# గురుకుల విద్యాసంస్థల్లో అవుట్‌సోర్సింగ్ నియామకాలు

**మహబూబ్ నగర్ అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ సొసైటీ పరిధిలోని మహబూబ్‌నగర్ రీజియన్‌కు చెందిన బాలానగర్, నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి, పాఠశాలల్లో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో సిబ్బంది నియామకాలు చేపట్టనున్నారు. ఈ నియామకాల కింద మెస్ హెల్పర్స్ (3 పోస్టులు) మరియు స్టూడెంట్ కౌన్సిలర్ (1 పోస్టు), బాలానగర్ స్టూడెంట్ కౌన్సిలర్ (1 పోస్టు) ఖాళీలను భర్తీ చేయనున్నట్లు గురుకుల విద్యాసంస్థల ప్రాంతీయ అధికారి కె. సుధాకర్ శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు 01.11.2025 నుండి 08.11.2025 వరకు స్వీకరించబడతాయి. ఆసక్తి గల అభ్యర్థులు నిర్ణయించిన విధంగా దరఖాస్తులు అదే పాఠశాలలో సమర్పించాలని సూచించారు. 08.11.2025 న సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని పేర్కొన్నారు. అర్హతలు, అర్హత రుసుము మరియు ఇతర వివరాలకు సంబంధించి మరిన్ని వివరాలు తెలుసుకోవాలనుకునే వారు మహబూబ్‌నగర్ గురుకుల ప్రాంతీయ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. సమాచార కోసం ఫోన్ నంబర్లు: 9704244232, 08549274100.





శనివారం 1 నవంబర్ 2025 | పేజీలు : 10




జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి - అమృత్ 2.0 కింద జడ్చర్ల మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై మొదటి కన్సల్టేటివ్ వర్క్ షాప్

# మాస్టర్ ప్లాన్ రూపకల్పన కు వివిధ శాఖలు తగిన సమాచారం అందించాలి

మహబూబ్ నగర్ అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) అమృత్ 2.0 పథకం క్రింద జి.ఐ.ఎస్. ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలని, ఇందు కొరకు అవసరమైన వివరాలను సంబంధిత శాఖల అధికారులు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో(కలెక్టరేట్) డి.టి.సి.పి. సంయుక్త సంచాలకులు, అమృత్ 2.0 నోడల్ అధికారి అశ్విని, సంబంధిత శాఖల అధికారులకు,మున్సిపల్ కౌన్సిలర్ లకు, వివిధ శాఖల అధికారులకు జడ్చర్ల మాస్టర్ ప్లాన్ రూపకల్పన అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మొదటి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి ఐ ఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్దవంతంగా చేపట్టాలని, మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు అవసరమైన సమాచారం వివిధ శాఖలు నవంబర్ 7 లోగా అందించాలని అన్నారు పట్టణ ప్రస్తుత స్థితిని అర్థం చేసుకోవడానికి, 20 సంవత్సరాల వరకు భవిష్యత్తు అవసరాలు అంచనా వేయడానికి ప్రాదేశిక వివరాలను సేకరించాలని తెలిపారు. డిజిటల్ మ్యాపింగ్ లో డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి భూ వినియోగ మ్యాప్లు రూపొందించవచ్చని, నూతన డేటాను ఎస్ ఆధారిత ప్లాన్లను నవీకరించవచ్చని, తద్వారా అభివృద్ధి ప్రతిబింబించేలా అవసరాలకు అనుగుణం గా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. సమగ్ర ప్రణాళిక ద్వారా భవిష్యత్తు అభివృద్ధికి భూ వినియోగం, భవన నిర్మాణం, రవాణా, వివిధ రంగాల అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. 2051 సంవత్సరం నాటికి జనాభా మరింత పెరిగే అవకాశం ఉందని, జనాభా ప్రాతిపదికన ప్రజలకు అవసర మైన ఇండ్లు, త్రాగునీరు, రహదారులు, సదుపాయాలు ప్రణాళికాబద్ధంగా అందించేందుకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ రూపొందించాలని తెలిపారు.

మిగతా 2లో



## కనువిందు చేస్తున్న నల్లమల అందాలు

### పర్యాటకులను ఆకర్షిస్తున్న జలపాతం

నాగర్ కర్నూల్ : అక్టోబర్ 31 ప్రజా జ్యోతి
నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని పాతాళగంగ శివారులోని నల్లమల అడవుల్లో జలపాతాలు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు శ్రీశైలం డ్యాం వద్ద కృష్ణానది ప్రవహించే ప్రాంతంలో కొండలపై జలపాతాలు పర్యాటకులను కనువిందు చేస్తున్నాయి. పర్యాటకులు ఈ జలపాతాలను తిలకిస్తూ సందడి చేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## ఉమామహేశ్వర ఆలయ దర్శనం తాత్కాలికంగా నిలిపివేత

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 31 ప్రజా జ్యోతి** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడి ఆలయ ప్రాంగణం ప్రమాదకరంగా మారడంతో శ్రీశైలంలోని శ్రీ శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానానికి భక్తుల రాకపోకలను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు.భక్తుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.

# చదివేమో కానీ విద్యార్థిని తీవ్రంగా కొట్టిన ఉపాధ్యాయుడు

**వెంటనే ప్రిన్సిపాల్ ని ఉపాధ్యాయుని సస్పెండ్ చేయాలి**

**చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సి డబ్ల్యూ సి కి గద్వాల జిల్లా చైర్మన్ కి వినతి పత్రం**



**గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 31:** గద్వాల జిల్లా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ..గద్వాల జిల్లా గద్వాల మండలం వీరాపురం దగ్గర ఉన్నటువంటి తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల హాస్టల్లో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి పై29 తేదీన చేయి చేసుకున్న శ్రీకాంత్ అనే టీచర్ పై చర్యలు తీసుకొని ఆయనను సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేశారు.చదువు చెప్పడమేమో కానీ విద్యార్థిని మాత్రం పశువు ని కొట్టినట్టు కొట్టాడు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థులను చితక బాదడం దారుణం విద్యార్థులు అల్లరి చేస్తున్నారని విద్యార్థులు క్రీడలాడుతున్నారని పాఠశాల సమయంలో విద్యార్థిని ఇష్టమొచ్చినట్టు కొట్టిన ఉపాధ్యాయుని వెంటనే సస్పెండ్ చేసి ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్. అలాగే గురుకుల హాస్టల్ ముందు విద్యార్థి సంఘ నాయకుల ను గురుకుల ప్రిన్సిపాల్ కలవకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రిన్సిపాల్ ని ఉపాధ్యాయుని వెంటనే విధుల నుండి తొలగించాలని ఉపాధ్యాయునిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు హాలింపాష,పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు దానయ్య, యూఎస్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వామన్ పల్లి రంగస్వామి,ప్రజాఫంట్ నాగన్న తదితరులు పాలుగోన్నారు.

## వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రెండు కిలోమీటర్ల రన్ కార్యక్రమాన్నిన్ ఎస్సై కె.రాణి చేతుల మీదగా జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి జీవితంలో ప్రతిరోజు వ్యాయామం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారగలుగుతారని అన్నారు. అదేవిధంగా ప్రతి మనిషి వ్యాయామాన్ని దినచర్యలో భాగంగా చూసుకుంటేనే మన ఆరోగ్యం పదిలంగా ఉంటుందని పేర్కొన్నారు. అందుకే ప్రతి ఒక్కరు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టిని సారించాల్సిన అవసరముందని వారు అన్నారు. అనారోగ్యం బారిన పడి చింతించడం కంటే, ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాయామం, సైకిలింగ్ వంటి వ్యాపకాలు అలవర్చుకుని నిశ్చింతంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కావలి మహేష్ పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ వెంకట్ రెడ్డి,కానిస్టేబుల్ జగదీష్ గౌడ్, వినోద్ కుమార్,అశోక్,శ్రీకాంత్ రెడ్డి, ఖజా మహేష్ మహిళా పోలీసులు, విలేకరులు,అధిక సంఖ్యలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ సమక్షంలో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. నెలవారీ టార్గెట్లపైన చర్చించి సకాలంలో పూర్తి చేయాలని, టార్గెట్ చేయని వారికి తగిన సూచనలు ఇచ్చారు. ముఖ్యముగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం కారణంగా,సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కలిపిస్తూ డ్రై డే కార్యక్రమం ప్రతి మంగళవారం, శుక్రవారం చాలా పకడ్బందీగా నిర్వహించాలని వారు అన్నారు దోమల వల్ల తగు జాగ్రత్తలు తీసుకుంటే డెంగ్యూ, మలేరియా, చికుంగున్య, మెదడువాపు వ్యాధులను నివారించవచ్చని సూచించారు, త్రాగే నీరు కలుషితం కాకుండా కాచి చల్లార్చి తాగాలని సూచించారు. అదేవిధంగా ఎమర్జెన్సీ సమయంలో గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు మరియు విధుల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. మాత, శిశు సంరక్షణ గురించి చాలాజాగ్రత్తలు తీసుకోవాలని, గవర్నమెంటు ఆసుపత్రి ప్రసవాల విషయంలో వారివెంటే ఉండాలని గర్భవతుల నమోదు మొదటి దశలోనే గుర్తించాలని, తగిన పరీక్షలు, జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్స్ హేమవర్ధన్,కరుణశ్రీ,భాగ్యశ్రీ, కేశవులు హెచ్ కలమ్మ, విజయకుమారి హెచ్ ఎస్ , రాఘవేందర్ డీఈవో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర పర్యటన విద్యార్థుల అభ్యసనానికి పునాది...

### జంతుశాస్త్రం అధ్యాపకుడు బుద్ధుల రామకృష్ణ...



**కల్వకుర్తి అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి):** క్షేత్ర పర్యటన విద్యార్థుల అభ్యసనానికి పునాది వేస్తుందని కృష్ణవేణి డిగ్రీ జంతుశాస్త్రం అధ్యాపకుడు బుద్దుల రామకృష్ణ పేర్కొన్నారు.శుక్రవారం కృష్ణవేణి డిగ్రీ కళాశాల బిజెడ్ సి విద్యార్థులతో కలిసి జంతు శాస్త్ర అధ్యాపకుడు బుద్దుల రామకృష్ణ కల్వకుర్తి నియోజకవర్గంలోని పలు క్షేత్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన కొరింతకుంట తాండలోని పట్టు పరిశ్రమ క్షేత్రాలలో పట్టు పురుగు జీవితానికి సంబంధించి,పట్టుసాగు వల్ల యువతకు ఎలాంటి స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయి అనే దానిపై రైతు శక్రునాయక్ విద్యార్థులకు పూర్తిస్థాయిలో వివరించారు.జాతీయస్థాయిలో ఉత్తమ రైతు శక్రునాయక్ ను విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వెల్దండ మండల పరిధిలోని కోట్ర గేటు వద్ద ఉన్న కాకుల శ్రీశైలం పాడి పరిశ్రమను సందర్శించి పాల దిగుబడి,పేడ ద్వారా వర్మీకం పోస్ట్ తయారి విధానంతో పాటు సేంద్రియ వ్యవసాయంతో రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలతో పాటు కోళ్ళ పెంపకం విధానం గురించి కాకుల శ్రీశైలం ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు పట్టణంలోని మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రాన్ని సందర్శించి పలు విషయాలను తెలుసుకున్నారు. విద్యార్థుల వెంట అధ్యాపకులుచంద్రమౌళి, ఆఫ్రీన్ ఉన్నారు.

# పోగొట్టుకున్న బంగారం విద్యార్థుల తల్లిదండ్రులకు అప్పగింత

### డాఫో డీల్స్ ఇంగ్లీష్ మీడియంపాఠశాల ప్రిన్సిపాల్ బత్తుల రాముడు యాదవ్.



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** తల్లి మెడలో బంగారం పుస్తెలతాడును కూతురు తన చదువుకున్న పాఠశాల బ్యాగులో పాఠశాలకు తీసుకువచ్చి పోగొట్టు కోవడంతో పాఠశాల సిబ్బంది రెండు రోజుల తర్వాత వెతికి తల్లిదండ్రులకు అప్పగించిన డాఫో డిల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘటన శుక్రవారం రోజు చోటు చేసుకుంది. చిన్నంబాయి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి గిరిజల కూతురు రేవతి వీపనగండ్ల మండల కేంద్రంలోని డాఫోడిల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో యూకేజీ చదువుతుంది చిన్నారి రేవతి తల్లి గిరిజకు రెండు రోజుల క్రితం ఇంటి వద్ద బంగారు పుస్తెలతాడు తెగిపోవడంతో అందులోని ఒక భాగాన్ని చిన్నారి రేవతి ఆడుకుంటూ పాఠశాల వద్దకు తీసుకువచ్చి పాఠశాల పరిసరాలలో జారి విడిచింది. ఇది తెలియని చిన్నారి తల్లిదండ్రులు ఇంటి వద్ద వెతికిన దొరకకపోవడంతో ఇది తెలియని చిన్నారి తల్లిదండ్రులు ఇంటి వద్ద వెతికిన దొరకకపోవడంతో బంగారు గొలుసు పై ఆశ వదులుకున్నారు అయితే పాఠశాల పరిసరాలలో పాఠశాల సిబ్బందికి విద్యార్థులకు అక్కడ గొలుసు కనిపించిన అది మామూలు గొలుసు అని చూసి వదిలేశారు అయితే పాఠశాల ప్రిన్సిపాల్ బత్తుల రాముడు యాదవ్ శుక్రవారం ఆ గొలుసును బ్యాంకు వద్దకు తీసుకువెళ్లి బ్యాంక్ అధికారులకు చూపించగా ఇది అసలైన బంగారం గొలుసు అని చెప్పడంతో పాఠశాల ప్రిన్సిపాల్ బత్తుల రాముడు విద్యార్థి యొక్క తల్లిదండ్రులను పాఠశాల దగ్గరికి పిలిపించి బంగారం గొలుసును వారికి అప్పగించారు.

## మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు వివిధ శాఖలు తగిన సమాచారం అందించాలి

ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా, ఉద్యానవనాలు, పచ్చదనం అభివృద్ధి చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడం, వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించడంలో భాగంగా ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జడ్చర్ల పట్టణ పరిధిలో డ్రోన్, సోషియో ఎకనామిక్ సర్వే పూర్తి చేయడం జరిగిందని, మునాయిదా మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయి సర్వే, గ్రౌండ్ ట్రూతింగ్ కార్యకలాపాల సమయంలో అవసరమైన మద్దతును అందించాలని అన్నారు. సంబంధిత కార్యకలాపాల నిర్వహణలో మున్సిపాలిటీలో పబ్లిక్ నోటీస్ జారీ చేయాలని, సర్వే కార్యకలాపాల సమయంలో కన్సల్టెంట్ లకు అవసరమైన సహాయం అందించాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో రూపొందించే జి ఐ ఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సమ-ర్థవంతంగా తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్.పి.రత్నం, జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ కావేటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ లక్ష్మా రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల దక్కేవరకు పోరాటం ఆపము



**గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 31:** గద్వాల పట్టణంలోని చిన్న పార్కులో భాహుజన రాజ్యసమితి,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీలు సమాజంలో 50% పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పార్లమెంటు రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్లో చేర్చడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని కోరుచున్నాము. అలాగే 42 శాతం రిజర్వేషన్లకు మద్దతు తెలుపుతున్న వివిధ రాజకీయ ప్రజాప్రతినిధులు వాళ్ల యొక్క పదవులకు రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉంటే తప్ప పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేయడం సాధ్యం కాదు.కాబట్టి దళిత భాహుజనప్రజాసంఘాలు అందరు కలిసి ప్రజాప్రతినిధుల పైన ఒత్తిడి తీసుకురావడం ద్వారానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పొందే అవకాశం ఉంటది. మరో మండల్ కమిషన్ ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సిన బాధ్యత ఆసన్నమైనది ఉద్యమాన్ని చేపట్టాలని ప్రజల్ని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో భాహుజన రాజ్యసమితి నాయకుడు వాల్మీకి కే. వినోద్ కుమార్,అడ్వకేట్ దామోదర ర్యాథ్,బీఎస్ఐ సిద్ధార్థ కృష్ణ,సామాజిక విప్లవ కారుడు డాక్టర్.ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

# దేశ సమైక్యత కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్









మహబూబ్ నగర్ అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) దేశ సమైక్యత కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలు మనందరికీ ప్రేరణగా నిలవాలని మహబూబ్ నగర్ ఎంపీ అరుణ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా (జాతీయ సమైక్యతా దినోత్సవం) లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించిన "రన్ ఫర్ యూనిటీ" 2కే రన్ కార్యక్రమానికి అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందర్ బోయి, ఎస్.పి. డి. జానకిలతో కలిసి రన్ ఫర్ యూనిటీ కార్యక్రమానికి జెండా ఊపి ప్రారంభం చేశారు. అనంతరం మాట్లాడిన ఎంపీ అరుణ మాట్లాడుతూ, "ఏక్ భారత్ – ఆత్మనిర్భర్ భారత్ సాధనే మనందరి లక్ష్యం. అప్పుడే సర్దార్ పటేల్ ఆశయాలు నిజమవుతాయి" అని పేర్కొన్నారు. "1948 సెప్టెంబర్ 13న సర్దార్ పటేల్ చేపట్టిన ఆపరేషన్ పోలోతోనే స్వతంత్ర సంస్థానాలు భారతదేశంలో విలీనం అయ్యాయి. తెలంగాణకు కూడా 1948 సెప్టెంబర్ 17న విమోచనం లభించింది. ఆ విజయానికి పటేల్ కృషి ప్రధాన కారణం. ఆయన సమైక్యత నినాదమే ఈ రోజు మనకు స్వేచ్ఛను అందించింది" అని తెలిపారు. ప్రతి విద్యార్థి, యువకుడు పటేల్ జీవిత చరిత్రను తెలుసుకోవాలని, దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులను ఎదుర్కోవడానికి ఆయన ఆలోచనలు మార్గదర్శకంగా ఉంటాయని అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందర్ బోయి మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి వల్లే భారతదేశం సమైక్యంగా ఉందన్నారు. దేశ సమగ్రత, స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఆ మహనీయుని స్ఫూర్తిని అనుసరించి ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్టేడియం గ్రౌండ్ నుంచి ప్రారంభమైన రన్ ఫర్ యూనిటీ 2కే రన్ అంబేద్కర్ సర్కిల్, అశోక్ టాకీస్, ఓల్డ్ బస్ స్టాండ్, క్లాక్ టవర్ వరకు కొనసాగింది. దేశభక్తి నినాదాలు, జై భారత్ ఘోషలతో రన్ మొత్తం ఉత్సాహభరితంగా సాగింది. ప్రత్యేక ఆకర్షణగా ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల ఆటపాటలు, దేశభక్తి గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ రన్‌లో జడ్పీ సీఈఓ వెంకటరెడ్డి, యూత్ కోఆర్డినేటర్ కోటా నాయక్, విశ్వవిద్యాలయ విద్యార్థులు, ప్రభుత్వ-ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు, యువకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ గొప్ప ధైర్యశాలి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 31:** 10వ బెటాలియన్ లో బెటాలియన్ కమాండెంట్ ఎం.జయరాజు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలతో నివాళు లర్పించారు. అనంతరం కమాండెంట్ మాట్లాడుతూ..సర్దార్ వల్లభాయ్ పటేల్ మహనీయుడు గొప్ప ధైర్యశాలి తన యొక్క దృఢ సంకల్పం గొప్ప విజన్ తో కలిసి ఉంటేనే భవిష్యత్తు ఉంటుందని, ఏదైనా సాధించగలమనే గొప్ప ఆశయంతో దేశాన్ని ఏకం చేయడం జరిగింది. ఎఈ సందర్భంగా కలిసి ఉంటే కలదు సుఖం అనే విషయాన్ని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాస్ మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 31 ప్రజా జ్యోతి** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ, జన్మదినాన్నిపురస్కరించుకొని నాగర్ కర్నూల్ పట్టణంలోనిఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ శుక్రవారం విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాలలతో నివాళు లర్పించారు.అనంతరం వక్తలు ప్రసంగిస్తూ పటేల్ ఆశయాలు సర్వ కాలాలలో ఆచరణీయమని,తన ఆరోగ్యం,వయసు సహకరించకపోయినా తన జీవితాన్ని పణంగా పెట్టి సమైక్య భారతదేశాన్ని సృష్టించే లక్ష్యాన్ని చేపట్టారని, స్వాతంత్రోద్యమంలో పాల్గొని స్వతంత్రం అనంతరం మొదటి ఉప ప్రధాని గా, హోమ్ శాఖ మంత్రి గా పదవిని అలంకరించారని అనాడు దేశానికి ఇబ్బందికరం ఐనా సంస్థానాల విలీన సమస్యను అకుంఠిత దీక్ష,దృఢ సంకల్పం తో సునాయాసంగా పరిష్కరించి హైదరాబాద్, కాశ్మీర్,జునాగడ్, ట్రావెన్కోర్ లను భారత్ లో విలీనం కావడానికి ఇబ్బందులు సృష్టిస్తున్న నాటి పాలకులను ఒప్పించి భారత్లో విలీనం గావించి అప్పటి 560 పై చిలుకు చిన్న,చిన్న సంస్థానాలను భారత్ లో సమర్థంగా విలీనం చేసి అఖండ భారత్,సాధికార భారత్ నిర్మాణం చేసి ఉక్కు మనిషిగా పేరుగాంచారని,పటేల్ జన్మదినాన్ని అక్టోబర్ 31 జాతీయ ఐక్యతాదినంగా నేడు జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్,వెంకటశెట్టి , రాంచంద్రరావు,సురేందర్, మల్లయ్య గౌడ్ శ్రీనివాసులు, ప్రభాకర్,విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యతకు ప్రతీకగా రన్ ఫర్ యూనిటీ

**కల్వకుర్తి, అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి ) :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని కల్వకుర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు పట్టణంలోని పాలమూరు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం నుంచి 2%ఖ% ప్రారంభమయ్యే హైదరాబాద్ చౌరస్తా, కూరగాయల మార్కెట్, శివాజీ చౌక్ మీదుగా పాలమూరు చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది.అలాగే సమాజంలో ప్రజల శాంతిభద్రతను పరిరక్షించడానికి, ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకు పోలీస్ యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని గుర్తు చేశారు.ఈ 2 రన్ లో కల్వకుర్తి సబ్‌డివిజన్ పరిధిలోని అన్ని మండలాల యువతీ-యువకులు అధిక సంఖ్యలో పాల్గొని దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతీకగా నిలిచే రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని సీఐ నాగార్జున అన్నారు.ఈ కార్యక్రమంలో వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి,కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి, సబ్ డివిజన్ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది,ప్రజాప్రతినిధులు, అధికారులు, కల్వకుర్తి స్పోర్ట్స్ క్లబ్, యూత్ క్లబ్స్, మానవతా ఫౌండేషన్, మిత్ర ఫౌండేషన్, మార్నింగ్ వాకర్స్, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**జడ్చర్ల, అక్టోబర్ 31, ప్రజా జ్యోతి** మనిషి జీవితంలో ప్రతిరోజు వ్యాయామం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారగలుగుతారని జడ్చర్ల సిఐ కమలాకర్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి, పోలీసు అమరవీరుల స్మరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జడ్చర్ల పట్టణంలోని నేతాజీ కూడలి నుంచి సిగ్నల్ గడ్డ మీదుగా జడ్చర్ల పోలీస్ స్టేషన్ వరకు 2కె రన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి వ్యాయామాన్ని దినచర్యలో భాగంగా చూసుకుంటేనే.. మన ఆరోగ్యం పదిలంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, కౌన్సిలర్లు సుంకసారి రమేష్, ఉమా శంకర్ గౌడ్, క్లబ్ ఎంసి మెంబర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బాద్మీ ధ్రువ, బిజెపి మహిళా నేత సాహితీ రెడ్డి, ఎస్సైలు మల్లేష్, ఖాదర్, జయప్రసాద్, కాంగ్రెస్ నాయకులు మీనాజుద్దీన్, వంశీ చారి, గుండు వెంకటయ్య, బికేఆర్, కరాటే శ్రీను, ఇమ్ము, కింగ్ కాజా, రామ్ రెడ్డి, మోయిన్, శ్రీనివాస్, మహేష్, రాము, కృష్ణయ్య, స్థానిక యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎం.వి.ఎస్. కళాశాలలో జాతీయ ఐక్యతా దినోత్సవం వేడుకలు

**మహబూబ్ నగర్ అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లా కేంద్రం లోని ఎం.వి.ఎస్. గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ ఎస్ యూనిట్లు 1, 2, 3, 4, 5, 6 మరియు 7 ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు ఐక్యతా దినోత్సవ ర్యాలీని ప్రదర్శించిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ కృషిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే.పద్మావతి మాట్లాడుతూ, "సర్దార్ వల్లభభాయ్ పటేల్ దేశ సమైక్యతకు ప్రతీక. ఆయన చూపిన మార్గం యువతకు ప్రేరణగా నిలుస్తుంది," అని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు దేశ ఐక్యతకు అంకితభావంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జాతీయ సమైక్యత పట్ల విధ్యార్థుల్లో అవగాహన కల్పించడానికి ఐక్యతా ప్రతిజ్ఞ స్వీకరించారు. ఈ వేడుకలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమూర్తి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ శ్రీనివాస్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, సిబ్బంది, విద్యార్థులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

## మోడ్రన్ హై స్కూల్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని మోడ్రన్ హై స్కూల్ ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల లో జరుగుతున్న ఎస్.ఏ.1 పరీక్షల నిర్వహణ ను పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధన గావించాలని సూచించారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 31** ప్రజా జ్యోతిబిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలెర్మెల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసం దశమి శుక్రవారంశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణఉత్సవం వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా వేదమంత్రో చరణాల మధ్య నిర్వహించారు. అనంతరం పాల్గొన్న భక్తులకు వేద ఆశీర్వచనం, స్వామివారి తలంబ్రాలు, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.దేవాలయంలో ప్రతిరోజు సత్యనారాయణస్వామి వ్రతాలు,స్వామి వారి కళ్యాణం కోరిన భక్తులచే నిర్వహిస్తున్నట్లు చైర్మన్ విష్ణుమూర్తి తెలిపారు.భక్తులు పూజా సామాగ్రిని తమ వెంట తెచ్చుకోవాలని వివరాలకు ఆలయ సిబ్బంది సెల్ నెంబర్ 7981707326 లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ మనూసాని విష్ణుమూర్తి,ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజ చార్యులు,అర్చకులు జయంత్, దేవాలయ సిబ్బంది శివకుమార్ బాబయ్య, సేవకులు పాలెం జగదీష్,భక్తులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఎత్తం కృష్ణయ్య యాదవ్.



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.చిన్న శ్రీశైలం యాదవ్ తో సనిహిత అనుబంధం తన కుమారుడు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో వీపనగండ్ల మండల రైతు బంధు సమితి మాజీ మండల అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# హైవే రోడ్డు పునరుద్ధరణ పనులు



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**జాతీయ రహదారి ఎన్ హెచ్ 765 హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిని రేపటి లోగా అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా రోడ్డు పనులను వేగవంతం చేస్తామని సిఈ కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం సంబంధిత అధికారులు ఎస్ సి ధర్మారెడ్డి కాంట్రాక్టర్ పవన్ కుమార్ తో కలిసి మొంతా తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలకు లత్తిపూర్ సమీపంలోని అలుగు రెండవ వంతెన కూలిన వద్ద ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. గత మూడు రోజుల నుంచి వర్షాల నేపథ్యంలో 20 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయిందని తద్వారా అలుగులు వాగులు లోతట్టు ప్రాంతంలో ఒకే సమయంలో మత్తటీలు ప్రవహించడం ద్వారా క్రాస్ ఫ్లోటింగ్ ద్వారా రోడ్డు కొట్టుకుపోయిందని హైదరాబాద్ రీజినల్ ఆఫీసర్ చీఫ్ ఇంజనీర్ కృష్ణ ప్రసాద్ వివరించారు. ఇదిలా ఉండగా అధికారులు కాంట్రాక్టర్ల సిబ్బంది సమన్వయంతో రోడ్డు పునరుద్ధరణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ఎన్ని భారీ వర్షాలు వచ్చిన రోడ్డు తట్టుకునే రహదారిని బలోపేతం చేసే విధంగా తమ ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని ఆయన స్పష్టం చేశారు.

**వరద ఉధృతికి రోడ్డు డ్యామేజ్ అయింది: ఎన్ హెచ్ డిఈ రమేష్**

ఏడతెరిపి లేకుండా తుఫాన్ ప్రభావంతో భారీగా కురుస్తున్న 20 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అవ్వడం వల్ల.. అంతకుముందే చెరువులు అలుగులు నిండి ఉండడం ఒకేసారి అన్ని మత్తటీలు దూకడం రోడ్డు వంతెన కూలిందని ఎన్ హెచ్ కల్వకుర్తి డి రమేష్ ప్రజా జ్యోతి దినపత్రికకు వివరణలో పేర్కొన్నారు. ఎస్ ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్ లోపాలు ఏమీ లేవని ఆయన స్పష్టం చేశారు. 2021లో రోడ్డు మెయింటెనెన్స్ సమయం అయిపోయిందని తెలిపారు. కాగా అధికారులు ఎస్ ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్ పవన్ కుమార్ రెడ్డి సిబ్బంది చురుకగా పాల్గొనడం వల్ల రెండు మూడు రోజుల్లో రాకపోకలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఇంతటి వర్షాలు గతంలో ఎప్పుడూ లేవని జిల్లావ్యాప్తంగా అక్కడక్కడ రోడ్డు డ్యామేజ్ అయ్యాయని ఆయన వివరించారు. కొంతమంది విద్యార్థి సంఘాల నాయకులు ఎస్ఎస్ఆర్ జాతీయ రోడ్డు కన్స్ట్రక్షన్ లో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని ఆరోపణల్లో వాస్తవం లేదని.. భారీ వర్షాల వల్లే ఈ సంఘటన చోటుచేసుకుందని ఆయన వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ధర్మారెడ్డి, కాంట్రాక్టర్ పవన్ కుమార్ రెడ్డి, ఏ ఈ చంద్రకాంత్ రెడ్డి, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## “ఫ్రైడే -డ్రైడే” రోజు హాస్టల్లో ఎక్కడా నీళ్లు నిలవకుండా శుభ్రం చేస్తున్న వర్కర్



**చిన్నంబావి, మండల అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి :మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో శుక్రవారం “ఫ్రైడే -డ్రైడే” సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వర్కర్స్,విద్యార్థులు తమ అభీష్టం మేరకు స్వచ్ఛందంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ – ఇట్టి పుణ్య,సేవా కార్యక్రమం ప్రారంభమైన నాటినుంచి ఈనాటివరకు క్రమం తప్పకుండ,మడమ తిప్పకుండ ప్రతి శుక్రవారం గ్రామస్తులను, విద్యార్థులను,వర్కర్స్ ను ఇందులో భాగస్వాములను చేస్తూ, అందరి ఆశీస్సులతో విజయవంతంగా కొనసాగిస్తున్నాము సేవకులుగా, మనందరికీ అన్నం పెట్టే రైతన్నలుగా,దేశాన్ని నిరంతరం కంటికి రెప్పలా కాపాడే వీర జవాన్లుగా ఎంతో ఉన్నత స్థానంలో ఉన్నారని ఈ గ్రామ అనుభవజ్ఞులైన పెద్దలు చెబుతుంటే విని చాలా గర్వపడ్డాను.మీరు కూడా కష్టపడి బాగా చదివి మీ కుటుంబానికి, సమాజానికి, తమ కుటుంబానికే కాకుండా,చుట్టూ ఉన్న పది మందికి ఉపయోగపడే విధంగా మారాలని ఈ శుభ సందర్భంగా మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నానని అన్నారు. ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి,విద్యార్థులు, గ్రామస్థులు,వర్కర్ నరేష్ పాల్గొన్నారు.

## పది,ఇంటర్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



నాగర్ కర్నూల్ : 31అక్టోబర్ ప్రజా జ్యోతిపదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రణాళికా బద్ధంగా బోధన జరగాలని,విద్యార్థులు 100% ఉత్తీర్ణ సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా విద్యాధికారిరమేష్ కుమార్ సూచించారు.శుక్రవారం కోడేరు మండలంలోని పస్పుల ప్రాథమికోన్నత,కోడేరు మోడల్ స్కూల్,కేజీబీవీ,జిల్లా పరిషత్ కోన్నత పాఠశాల,కోడేరు ప్రాథమిక పాఠశాలలను జిల్లా బాలిక విద్యాభివృద్ధి పర్యవేక్షణ అధికారిని శోభారాణితో కలిసి డిఈవో ఏ.రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆయా పాఠశాలల్లో కొనసాగుతున్న ఎస్.ఏ 1 పరీక్షల నిర్వహణ తీరుపై డిఇఓ రమేష్ కుమార్ ఆరా తీశారు. మోడల్ స్కూల్లో విద్యార్థుల నమోదును పెంచాలని, ప్రతి విద్యార్థి పై శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో డీఈవో పదోతరగతి, ఇంటర్మీడియట్ బోధన వారాంతపు పరీక్షల నిర్వహణ పై సమీక్షా నిర్వహించారు.

## ఇందిరా గాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళ్లు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 31:** అలంపూర్ ఎర్రవల్లి మండల కేంద్రములో ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటాన్ని కి పూలమాలవేసి ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.



## సైన్స్ సంబరాల గోడ పత్రిక ఆవిష్కరణ



నాగర్ కర్నూల్ : అక్టోబర్ 31 ప్రజా జ్యోతి జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ మరియు జిల్లా విజ్ఞాన వేదిక నాయకులు,ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సైన్స్ సంబరాల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థుల్లో సమాజంలో అశాస్త్రీయమైన ఆలోచనలు, అవిద్య, మూఢనమ్మకాలతో ప్రజలు ఉన్నారని కనుకనే వారు రాజకీయ,ఆర్థిక,సామాజిక,అన్ని రంగాలలో ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ విదానాలనీ అర్థం చేసుకొనేలా శాస్త్రీయమైన ఆలోచనలు వారిలో పెంపొందించాలన్నారు. జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ నేటి విద్యార్థులే భవిష్యత్తు శాస్త్రీయ సమాజ నిర్మాతలని వారిలో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించడానికి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టు సహాయ పడుతుందని అన్నారు. పాఠశాల స్థాయి నవంబర్7,21 మండల21,జిల్లా స్థాయి నవంబర్ 28,రాష్ట్ర స్థాయి డిసెంబర్ 12, 13,14 తేదీల్లో కరీంనగర్ జిల్లాలో నిర్వహిస్తారని శాస్త్రీయ దృక్పథాన్ని సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి జన విజ్ఞాన వేదిక నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ చాలా ఉపయోగ పడుతుందనీ జిల్లాలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ రాయించాలన్నారు.కార్యక్రమంలో సెక్రటరీ నాగేశ్వర్ రావ్, అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి,పండిత పరిషత్ అధ్యక్షులు విజయకుమార్,బిసిటిఏ అధ్యక్షు భాస్కర్,పిఆర్ టియు అధ్యక్షులు లక్ష్మీనారాయణ,విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామకృష్ణ,కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎండి మహమూద్,జిల్లా బయోసైన్స్ ఫోరం కార్యదర్శి తిరుపతయ్య, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ పున్నపల్లె శీను పాల్గొన్నారు.

## పేదవాడి ఆకలి తీర్చిన ఇందిరాగాంధీ



కల్వకుర్తి, అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి) : గరిబీ హఠావో నినాదంతో దేశం లోని పేదల ఆకలి తీర్చిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీకే దక్కుతుందని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్రానగర్ కమాన్ వద్ద ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానమంత్రి అయిన నాటికి దేశంలో ఆర్థిక మాంద్యం, పారిశ్రామిక ఉత్పత్తుల పతనం, ఎగుమతులు తగ్గడం, ఆహారధాన్యాల సంక్షోభం ఏర్పడ్డాయి. అయినా యుద్ధ ప్రాతిపదికన ఆహార ధాన్యాలు సేకరించి, ప్రజలకు పంచి, వారి ప్రాణాలు కాపాడిందన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఇందిరాగాంధీ ధైర్యంతో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని దేశాన్ని సమున్నతంగా నిలబెట్టిన ఇందిరాగాంధీ చిరస్మరణీయురాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీను, మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ అంజనేయులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జమ్ముల శ్రీకాంత్, నాయకులు సంతు యాదవ్, సైదుల్ యాదవ్, శ్యామ్ సుందర్ రెడ్డి, తోటపల్లి అనిల్ కుమార్, రెహనా బేగం,సూరి,శ్రీకాంత్, పర్వరాములు ఉన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందుంటా

### ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి




నాగర్ కర్నూల్ : అక్టోబర్ 31ప్రజా జ్యోతి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో అధ్యక్షుడు దొడ్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పి.ఆర్.టి.యు.జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శాసన మండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పి.ఆర్.టి.యు నాయకులు కలిసి వస్తే సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మన మందరం ఒకే కుటుంబ సభ్యులలాగే కలిసి ఉందామని, నేను విద్యారంగానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎలాంటి సమస్యలు లేకుండా పనిచేసినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, సమస్యలు లేని విద్యా వ్యవస్థను తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ను ఎడ్యుకేషన్ హబ్ గా మార్చేందుకు తనవంతుగా కృషి చేస్తానన్నారు.ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ ప్రకారం రావలసిన అన్ని రకాల పెండింగ్ బకాయిలను విడుదల చేయాలన్నారు. డిసెంబర్ 9 వరకు %లా=జ% ప్రకటించకపోతే ఉద్యమ కార్యాచరణ ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు బిచ్య నాయక్,జిల్లా మాజీ అధ్యక్షులు బలమూరు రామచంద్రరావు,జిల్లా మాజీ అధ్యక్షులు సూర్య శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర బాధ్యులు,జిల్లా బాధ్యులు,వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు,ప్రాథమిక కార్యకర్తలుపాల్గొన్నారు.

# సొంత నిధులతో రహదారి మరమ్మత్తులు

### గ్రామ యువకుడి సేవకు ప్రశంసల జల్లు



జడ్చర్ల, అక్టోబర్ 31, ప్రజా జ్యోతి: "మన ఊరు %-% మన బాధ్యత" అనే నినాదాన్ని ఆచరణలో పెట్టి, ప్రభుత్వ సహాయం లేకుండానే స్వయంగా రహదారి మరమ్మత్తులు చేపట్టి గ్రామ ప్రజల ప్రశంసలు పొందిన ఓ యువకుడు ఆదర్శంగా నిలిచాడు. జడ్చర్ల మండలంలోని చిన్నపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శివాలయం సమీపంలోని రహదారి మలుపు వద్ద ప్రతి వానాకాలంలో వరదనీరు నిలిచి ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. ఆ మార్గం గుండా వెళ్లే వాహనదారులు ఎప్పుడూ ప్రమాద భయంతో ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది.గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు ఎవరూ పట్టించుకోకపోవడంతో, గ్రామానికి చెందిన ఓ యువకుడు తన సొంత ఖర్చుతో ముందుకు వచ్చాడు. పెద్ద పరిమాణంలోని పైపును తెప్పించి, జెసిబి సహాయంతో డ్రైనేజ్ మార్గం సరిచేసి, రహదారిని మట్టి చదును చేసి ప్రయాణానికి అనువుగా మార్చాడు. ఈ క్రమంలో రోడ్డు మలుపు వద్ద నీరు సులభంగా పారిపోయేలా చేసి, భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకున్నాడు. ఈ సేవను గ్రామ ప్రజలు హర్షించారు. "ప్రభుత్వాన్ని ఎదురు చూడకుండా, మన గ్రామం అభివృద్ధి మన చేతులలోనే ఉందని ఈ యువకుడు చూపించాడు" అని పలువురు గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ ఘటనతో గ్రామంలోని ఇతర యువతకు కూడా స్పూర్తి లభించింది.

## ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నాగర్ కర్నూల్ : అక్టోబర్ 31ప్రజా జ్యోతినాగర్ కర్నూల్ జిల్లా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు శుక్రవారం ఎన్నికల అధికారి లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించి అధ్యక్షుడిగా జే.రామచంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.శ్రీధర్,ఆర్థిక కార్యదర్శిగా వెంకటశెట్టి, అసోసియేట్ ప్రెసిడెంట్గా సీ.జంగిరెడ్డి, ఉపాధ్యక్షులు గా వి.చెన్నయ్య, రామచంద్రరావు, అనురాధ, కార్యదర్శులుగా బాలస్వామి, శ్రీనివాసులు, వి.శ్రీనివాసులు,నరోత్తం రెడ్డి,కిష్టారెడ్డి, సుదర్శన్ గౌడ్, సువర్ణ, ప్రచార కార్యదర్శిగా వెంకటరెడ్డి,కౌన్సిల్ సభ్యులుగాజనార్దన్ రెడ్డి లక్ష్మయ్య, కుమారస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పరిశీలకులుగా రవీందర్ రెడ్డి మరియు విశ్రాంత ఉద్యోగస్తులు పాల్గొని ఉత్సాహ వాతావరణంలో ఎన్నికలను పూర్తి చేసినారు.

### ఆర్టీసీ బస్సు - ఆటో ఢీ! ... ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలు

నాగర్ కర్నూల్ : అక్టోబర్ 31 ప్రజా జ్యోతి వనపర్తి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హైదరాబాద్ నుండి వనపర్తి వెళ్లే క్రమంలో నాగర్ కర్నూల్ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన మహేష్ అనే ఆటో డ్రైవర్ బిజినపల్లి నుండి వట్టెం వెళ్తున్న క్రమంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. తీవ్రంగా గాయపడ్డ ఆటో డ్రైవర్ ను స్థానికులు వెంటనే 108 సాయంతో జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించగా ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉందని, ఆటో డ్రైవర్ మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు.

## విద్యుత్ షాక్ తో ముగ్గురికి గాయాలు

నాగర్ కర్నూల్ : అక్టోబర్ 31 ప్రజా జ్యోతి మహబూబ్ నగర్ నుంచి నాగర్ కర్నూల్ వెళ్లే ప్రధాన రహదారిలోని కో-ఆపరేటివ్ బ్యాంక్ సమీపంలో షట్టర్ పనులు నిర్వహిస్తున్న క్రమంలో మొదటి ఫ్లోర్ లో స్లాబ్ వేయడం కోసం ఐరన్ రాడ్లు అల్లుతున్న క్రమంలో ఒక కార్మికుడు రాడ్లను పైకి ఎత్తడంతో పక్కనే ఉన్న 33 కేవీ హై టెన్షన్ విద్యుత్ వైర్లకు తగలడంతో విద్యుత్ ప్రమాదం చోటు చేసుకున్న క్రమంలో శాయిన్ పల్లికి గ్రామానికి చెందిన శ్రీనుకు తీవ్ర గాయాలు కాగా మరో ఇద్దరు కార్మికులు బిజినేపల్లికి చెందిన చెన్నయ్య,పోలేపల్లికి చెందిన యాదయ్యలకు గాయాలయ్యాయి.

## అయ్యప్ప స్వాముల వీరి నిర్మాణానికి ఉప్పల వెంకటేష్ చేయూత...

**కల్వకుర్తి అక్టోబర్ 31( ప్రజా జ్యోతి ):** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని కైలాసం గుట్ట వద్ద అయ్యప్ప స్వాములు వీరి నివాస స్థలం నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ను ఇటీవల అయ్యప్ప స్వామి వీరి నిర్మాణ కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. అయ్యప్ప స్వామి వీరి నివాస స్థలం నిర్మాణానికి సరిపడా సిమెంట్ అందజేస్తానని ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం ఉప్పల వెంకటేష్ మొదటి విడతగా 100 బ్యాగుల సిమెంటును బిఆర్ఎస్ యువ నాయకుడు దారమోని గణేష్ చేతుల మీదుగా అయ్యప్ప స్వామి వీరి నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి వీరి నిర్మాణ కమిటీ సభ్యులు కరాటే రవి సాగర్,ఎస్ఆర్ రవి,రాము గౌడ్,శివ,మహేష్,వీరేశ్, వినయ్,తదితరులు ఉన్నారు.

## ఏ.బి. స్విచులు ఏర్పాటు చేయుట కొరకు. విద్యుత్ సరఫరా నిలిపివేయబడును.

**కొల్లాపూర్ అక్టోబర్ 31 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ మండల పరిధిలోని చింతలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోకి వచ్చే గ్రామాల ప్రజలకు తెలియజేయడమేమనగా 33 కె .వి. చింతలపల్లి లైనులో నూతనంగా ఎ . బి.స్విచులు ఏర్పాటు చేయుటకు, మరియు మెయింటెనెన్స్ పనుల కొరకు, తేదీ 01-11-2025 ఉదయం09:00 గంటల నుండి, మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ సరఫరా.ని లిపివేయబడును, కావున చింతలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలు, చింతలపల్లి, తాళ్ల నరసింహ పురం, యన్మన్బెట్ల, మాధవరావుపేట,గ్రామాలకు విద్యుత్ సరఫరా. నిలిపివేయబడును, కావున మన గ్రామ ప్రజలు వినియోగదారులు సహకరించగలరని. ఏ.ఈ. ఆపరేషన్ కొల్లాపూర్ ఉమేష్ గౌడ్. తెలిపారు.

## డిగ్రీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన

**కల్వకుర్తి, అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి) :** కల్వకుర్తి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు టాస్క్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్ విజయవంతం అయింది. ఈ సందర్భంగా తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ( టాస్క్) సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు కెరీర్ అవకాశాలు, స్కిల్ డెవలప్మెంట్, ఉద్యోగావకాశాలపై విస్తృత అవగాహన కల్పించారు.విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపరచుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగాలను పొంది, తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు వారి కెరీర్ ప్లానింగ్ లో ఎంతో ఉపయోగపడతా యన్నారు. టాస్క్ సంస్థకు ధన్యవాదాలు తెలుపుతూ, విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట ఎస్సైగా.. బాధ్యతలు చేపట్టిన సద్దాం హుస్సేన్



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నూతన ఎస్సైగా కే సద్దాం హుస్సేన్ శుక్రవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. అచ్చంపేట ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న విజయభాస్కర్ ట్రాన్స్ఫర్ లో భాగంగా నారాయణపేట జిల్లాకు బదిలీ కాగా పదరా మండలం లో విధులు నిర్వహిస్తున్న కే సద్దాం హుస్సేన్ బదలి లో భాగంగా అచ్చంపేట పిఎస్ కు రావడం జరిగింది. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా అంకిత భావంతో తమ విధులు నిర్వహిస్తామన్నారు.

## జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందిన అధికారులకు ఘన సన్మానం

**మహబూబ్ నగర్ అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందుతున్న అధికారులకు ఘన సన్మాన కార్యక్రమం శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు.**

ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన జిల్లా సహకార అధికారి మరియు ఇన్‌ఛార్జి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శంకరాచారి, గృహనిర్మాణ శాఖ పి.డి. వైద్యం భాస్కర్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు పి.డి. శారదలను జిల్లా యంత్రాంగం తరపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పాల్గొని అధికారులను శాలువాలు కప్పి, మెమెంటోలు




అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడిన కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ "పదవీ విరమణ పొందుతున్న ముగ్గురు అధికారులు తమ విధుల్లో ఉన్నతకాలం ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాల అమల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచారు. వారి కృషి జిల్లా అభివృద్ధికి దోహదపడింది" అని ప్రశంసించారు.

అలాగే, "పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా, ఆరోగ్యంగా జీవిస్తూ, తమ అనుభవంతో ఆయా శాఖలకు మార్గదర్శకులుగా కొనసాగాలని కోరుకుంటున్నాం" అని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ప్రణాళిక అధికారి రవీందర్, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ ఏ.డి. శ్రీనివాస్, జిల్లా సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్, కలెక్టరేట్ ఏ.వో సువర్ణ రాజ్, తదితర అధికారులు పాల్గొని సన్మానించారు. జిల్లా యంత్రాంగం తరపున అధికారుల కృషిని గుర్తించి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## గ్రామీణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఐఐటీ మద్రాస్ గుర్తింపు

**మహబూబ్ నగర్ అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడుగల్ ఆరుగురు విద్యార్థులు ఐఐటీ మద్రాస్ నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్ లో ప్రతిభ కనబరిచారు. ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా 10వ తరగతి విద్యార్థులు "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ.ఐ) మరియు డేటా సైన్స్" కోర్సును ఎనిమిది వారాలపాటు ఆన్‌లైన్ ద్వారా పూర్తి చేశారు. తదుపరి నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఐఐటీ మద్రాస్ సర్టిఫికెట్లను



జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్‌కుమార్ సమక్షంలో విద్యార్థులకు అంద చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులు ఐఐటీ స్థాయి శిక్షణలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడం అభినందనీయం. ఐఐటీ మద్రాస్ స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక అవగాహన పెరుగుతోందని తెలిపారు. ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయం. ఇలాంటి అవకాశాలు ప్రతిభావంతమైన విద్యార్థులకు అందించాలన్నారు. జడ్చర్ల ఎంఈఓ మంజులాదేవి హెడ్‌మాస్టర్ మారేపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు శశిధర్, మల్లికార్జున్, తాహేర్ విద్యార్థులు అంబికా, సుప్రియ జయశ్రీ, గీత, శశికుమార్, శ్రీధర్ పాల్గొన్నారు.

## పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150.వ జయంతి ఉత్సవాలు.

**కొల్లాపూర్ అక్టోబరు 31 ప్రజా జ్యోతి.** పాలమూరు యూని వర్సిటీ పీజీ సెంటర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి యూని వర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ పూలమాలలు వేసి



150 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ చైర్మన్ డాక్టర్ మార్క్ పొలోనియస్ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికే అందించినటువంటి సేవలు గురించి మరియు ఐక్యత, సమైక్యత భావంతో ముందుకు నడిపించిన అంశాల గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. విద్యార్థులు విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి సంతోష్ కుమార్, అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది మరియు విద్యార్థులు ఉన్నారు.

## ఖైదీలకు మెనూ ప్రకారం భోజనం ఇవ్వాలి

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 31 ప్రజా జ్యోతి**రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ నసీమ్



సుల్తాన శుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని సబ్ జైలు ను సందర్శించి ఖైదీలతో మాట్లాడి వారికి కల్పిస్తున్న వసతులను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరైనా న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేని వారుంటే సంస్థ తరపున ప్రభుత్వ న్యాయవాదిని ఉచితంగా నియమిస్తా మన్నారు. అనంతరం వంటశాలను, ఆహార పదార్థాలను, వంట సరుకులను పరిశీలించి ఆహార పదార్థాలను రుచి చూసి ఖైదీలకు మెనూ ప్రకారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.జైలు పరిసరాలను పరిశీలించి జైలుపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో జైల్ సూపర్ఇండెంట్ గుణశేఖర్ నాయుడు,డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ భవాని బాయి,జైలు సిబ్బంది పాల్గొన్నారు.